ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 12.03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రపంచ మహిళా రైతు సదస్సు 2026 ను ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు.

2. నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై నిన్న రాత్రి జమ్మూలో ఒక వివాహ వేడుకలో హత్యాయత్నం జరిగిందని అధికార వర్గాలు తెలిపాయి. పలువురు ప్రముఖులు ఈ దాడిని ఖండించారు.

3. విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ - ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి మధ్య జరిగిన చర్చల ఫలితంగా, హోర్ముజ్ జలసంధి మీదుగా భారత చమురు ట్యాంకర్లకు ఇరాన్ అనుమతి ఇచ్చింది.

4. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా కిడ్నీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కిడ్నీ ప్రాముఖ్యతపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా తెలిపారు.

**PREZ- GCWAS 2026**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రపంచ మహిళా రైతు సదస్సు 2026 ను ఈ ఉదయం న్యూఢిల్లీలో ప్రారంభించారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలిలో మూడు రోజుల పాటు ఈ సదస్సు జరుగుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ....

**బైట్ … ద్రౌపది ముర్ము**

ఈ సదస్సులో మహిళా రైతుల కోసం, అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణలపై చర్చలు జరుగుతాయి. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 700 మంది శాస్త్రవేత్తలు, పరిశ్రమల అధిపతులు, మహిళా స్టార్టప్ వ్యవస్థాపకులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

NSD

**SHIVRAJ - PM KISAN SAMMAN NIDHI**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు అస్సాంలోని గువహీటి నుండి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 22వ విడత నిధులను విడుదల చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఈ విడతలో సుమారు 9 కోట్ల 32 లక్షల మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి 18,640 కోట్ల రూపాయలు నేరుగా జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 4 లక్షల 9 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను రైతుల ఖాతాలకు బదిలీ చేశామని, రేపటి విడతతో కలిపి ఈ మొత్తం 4 లక్షల 27 వేల కోట్ల రూపాయలు చేరుకుంటుందని మంత్రి వివరించారు. 2014లో 252 మిలియన్ టన్నులుగా ఉన్న ఆహార ధాన్యాల ఉత్పత్తి 2025 నాటికి 357 మిలియన్ టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఉద్యానవన రంగం కూడా గణనీయమైన వృద్ధిని సాధించిందని, పండ్లు, కూరగాయల ఉత్పాదకత పెరుగుతోందని చెప్పారు. అంతేకాకుండా, రైతుల కోసం ఏఐ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారమ్ భారత్ విస్తార్ మొదటి దశను ప్రభుత్వం ప్రారంభించినట్లు మంత్రి వెల్లడించారు.

NSD

**VP- DANDI MARCH**

మహాత్మా గాంధీకి, దండి యాత్రలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులందరికీ ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఘనంగా నివాళులర్పించారు. 1930లో ఇదే రోజున మహాత్మా గాంధీ నాయకత్వంలో ప్రారంభమైన దండి సత్యాగ్రహం, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక కీలక మలుపు అని సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. సత్యం, అహింస అనే ఆదర్శాలలో ఈ ఉద్యమం దేశ వ్యాప్తంగా స్వయం సమృద్ధి స్ఫూర్తిని రగిలించిందని తెలిపారు.

సత్యమే ఎల్లప్పుడూ జయిస్తుందని, అసత్యం చివరికి నశిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మహర్షులు ఏ మార్గంలోనైతే నడిచారో, అదే మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ... సబర్మతి ఆశ్రమం నుండి దండి వరకు సాగిన చారిత్రాత్మక యాత్ర కేవలం ఉప్పు చట్టానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం మాత్రమే కాదని, స్వరాజ్యం, స్వాభిమానం, స్వయం సమృద్ధి పట్ల స్పృహను మేల్కొల్పిన గొప్ప సత్యాగ్రహమని అభివర్ణించారు.

మహాత్మా గాంధీ ప్రారంభించిన దండి సత్యాగ్రహం అన్ని వర్గాల ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షను తీవ్రతరం చేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

NSD

**FAROOQ ABDULLAH ATTACK**

నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై నిన్న రాత్రి జమ్మూలో ఒక వివాహ వేడుకలో హత్యాయత్నం జరిగింది. భద్రతా సిబ్బంది అప్రమత్తమై వెంటనే రక్షించారు. ఈ ఘటన జరిగిన సమయంలో ఉప ముఖ్యమంత్రి సురీందర్ చౌదరి, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సలహాదారు నాసిర్ అస్లాం వాని ఆయనతో పాటు ఉన్నారు. నిందితుడు జమ్మూలోని పురాణీ మండి నివాసి, 63 ఏళ్ల కమల్ సింగ్ జమ్వాల్‌గా పోలీసులు గుర్తించారు. గత 20 ఏళ్లుగా అబ్దుల్లాను చంపాలనుకుంటున్నట్లు నిందితుడు పోలీసులకు తెలిపాడు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ... తన తండ్రి ప్రాణాలతో బయటపడినందుకు అల్లాకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. నిందితుడి వద్ద ఉన్న పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు ఈ ఘటనపై తదుపరి విచారణ జరుపుతున్నారు.

NSD

**RAJYA SABHA-FAROOQ**

జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై జరిగిన దాడికి సంబంధించి సమగ్ర విచారణ జరిపిస్తామని రాజ్యసభ సభా పక్ష నేత జె.పి. నడ్డా హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే లేవనెత్తిన ఈ అంశంపై స్పందిస్తూ, ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటోందన్నారు. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయమని, సీనియర్ రాజకీయ నాయకులతో సహా ప్రతి పౌరుడి ప్రాణాలను, భద్రతను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

బైట్ .. జెపీ నడ్డా

NSD

**LS – ADJOURN**

లోక్‌సభలో విపక్షాల నిరసనలతో గందరగోళం నెలకొనడంతో సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడి, తిరిగి ప్రారంభమైంది. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే, స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని నిర్వహించగా, విపక్ష సభ్యులు తమ సమస్యలపై నిరసన తెలపడం ప్రారంభించారు. సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు లభించే ప్రశ్నోత్తరాల సమయం చాలా కీలకమైనదని, దీనిని సజావుగా సాగనివ్వాలని స్పీకర్ ఓం బిర్లా కోరారు. అయినప్పటికీ, విపక్ష సభ్యులు తమ పంతం వీడకపోవడంతో సభలో గందరగోళం ఏర్పడింది. దీంతో స్పీకర్ సభను వాయిదా వేశారు. నిన్న తనపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగిపోయిన నేపథ్యంలో, ఓం బిర్లా ఈరోజు సభా కార్యక్రమాలకు అధ్యక్షత వహించారు.

NSD

**INDIA TANKER – HORMUZ**

విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ - ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి మధ్య జరిగిన చర్చల ఫలితంగా, హార్ముజ్ జలసంధి మీదుగా భారత జెండా ఉన్న చమురు ట్యాంకర్ల ప్రయాణానికి ఇరాన్ అనుమతి ఇచ్చింది. అమెరికా, యూరప్, ఇజ్రాయెల్‌కు చెందిన నౌకలపై ఆంక్షలు కొనసాగుతున్నప్పటికీ, భారత ట్యాంకర్లు పుష్పక్ - పరిమల్ జలమార్గం ద్వారా సురక్షితంగా ప్రయాణిస్తున్నాయి. మంగళవారం ఇరు దేశాల మంత్రుల మధ్య పశ్చిమ

ఆసియాలో మారుతున్న పరిస్థితులు, సముద్ర రవాణా భద్రత గురించి చర్చకు వచ్చాయి. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు మొదలైనప్పటి నుండి 28 భారతీయ నౌకలు హోర్ముజ్ జలసంధి సమీపంలో కార్యకలాపాలు సాగిస్తున్నాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ తెలిపింది.

NSD

**NADDA-KIDNEY DAY**

ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా కిడ్నీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కిడ్నీ ప్రాముఖ్యతపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. కిడ్నీ సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించడం, నివారించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ప్రభుత్వం 'ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమాన్ని' ప్రారంభించిందని నడ్డా సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలియజేశారు. దేశవ్యాప్తంగా వేలాది డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, లక్షలాది మందికి చికిత్స అందుతోందని వివరించారు.

NSD

**LPG**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ చర్యల వల్ల దేశీయంగా ఎల్‌పిజి ఉత్పత్తి 25 శాతం పెరిగింది. పశ్చిమ ఆసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలిపారు. గృహ వినియోగదారులకు ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు.

**S/B - SUJATA SHARMA- LPG**

NSD

**MEA FACT CHECK**

ఢిల్లీలోని భారత్-ఇజ్రాయెల్ సంయుక్త రక్షణ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో ఇరు దేశాలకు చెందిన పలువురు కార్మికులు మరణించారని సామాజిక మాధ్యమం లో జరుగుతున్న ప్రచారాన్ని ప్రభుత్వం ఖండించింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు

చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగం ఈ పోస్టులను నిశితంగా పరిశీలించి, ఇవన్నీ అవాస్తవాలని తేల్చి చెప్పింది. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు, నిరాధారమైన వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

NSD

**IMD**

ఈరోజు గుజరాత్, సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లోని కొన్నిచోట్ల తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్‌లో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD అంచనా వేసింది. రాబోయే రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది.

NSD

**INDIANS REPATRIATED FROM WEST ASIA**

పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతల వల్ల ప్రయాణాలు, భద్రతకు ఆటంకాలు ఎదురవుతున్న నేపథ్యంలో, లెబనాన్, ఖతార్ నుండి వందలాది మంది భారతీయులను వాణిజ్య విమానాల ద్వారా స్వదేశానికి తరలించారు. నిన్న చార్టర్ విమానంలో 177 మంది భారతీయ పౌరుల మొదటి బృందం న్యూఢిల్లీకి చేరుకుందని బీరూట్ లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది.

NSD

**IPL:**

ఐపీఎల్ 2026 మొదటి దశ షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. ఈ టోర్నీ ఈనెల 28న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ప్రారంభం కానుంది. తొలి పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తో తలపడనుంది. తొలి దశలో మార్చి 28 నుండి ఏప్రిల్ 12 వరకు మొత్తం 20 మ్యాచ్‌లు జరుగుతాయి. మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల తేదీలు ఖరారైన తర్వాత పూర్తి స్థాయి షెడ్యూల్‌ను విడుదల చేస్తామని బోర్డు తెలిపింది.

**SHUKLA DP-I 12.03.2026**

**PREZ- AGRI CONFERENCE**

President Droupadi Murmu has said that it is important to encourage leadership among women who are engaged in agriculture, especially in agri-food systems. The President made these remarks after inaugurating the Global Conference on the Role of Women in Agri Food System 2026 in New Delhi today. President Murmu said that India has chosen the strategy of women led development. The President added that women in the agriculture sector should get a role in policy formation, decision making, and leadership positions. The President further noted that the larger participation of women at all levels in the sector will promote gender inclusive agricultural growth.

**BYTE-DROUPADI MURMU**

President Murmu expressed confidence that the participants of this global conference will find pathways for driving progress and achieving new heights. The President noted that there is global consensus on giving equal importance to people, planet, prosperity, peace, and partnership. President Murmu urged all the stakeholders that the dimension of people's gender should be given special priority in thoughts and actions. The President said that, with effective gender inclusion in every sphere of activity including agriculture, will make the planet a much more sensitive and harmonious place.

**BYTE-DROUPADI MURMU**

The three-day conference is structured around a series of in-depth technical sessions. It will also host dedicated forums, including a Women Farmers’ Forum to address grassroots challenges and a Youth Forum to engage and network the next generation of agri-food leaders.

**SAKLEN/1239**

**SHUKLA DP-I 12.03.2026**

**SHIVRAJ - PM KISAN SAMMAN NIDHI**

Prime Minister Narendra Modi will release the 22nd installment of Pradhan Mantri Kisan Samman Nidhi from Guwahati in Assam tomorrow. Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan announced this while addressing the media in New Delhi this morning. He noted that Prime Minister Modi will release 18 thousand 640 crore rupees through Direct Benefit Transfer to the bank accounts of around 9 crore 32 lakh farmers. He added that more than 4 lakh 9 thousand crore rupees

have already been transferred to farmers under the scheme so far. Mr Chouhan said that with the release of the next installment, the total amount will exceed 4 lakh 27 thousand crore rupees.

**(S/B- CHOUHAN- IN GNR MAIL)**

Mr Chouhan said that the total foodgrain production of the country has risen from 252 million tonnes in 2014 to about 357 million tonnes in 2025. He noted that horticulture has recorded remarkable growth, with production increasing from 277 million tonnes to around 369 million tonnes during the same period. He added the production and productivity of fruits and vegetables have also been rising steadily. The Minister highlighted that the government has also launched the first phase of an AI-based digital platform, Bharat Vistar, which will provide farmers with comprehensive information related to agricultural queries, including through phone calls in their own languages.

**(S/B- CHOUHAN- https://x.com/PTI_News/status/2031953941219651633?s=20)**

**VISHNU/1148**

**SHUKLA DP-I 12.03.2026**

**REV VP-DANDI MARCH**

Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi today paid homage to all the brave freedom fighters who participated in the historic Dandi March. In a social media post, Mr Radhakrishnan said that the Dandi Satyagraha, launched on this day in 1930 under the leadership of Mahatma Gandhi, marked a defining moment in India's freedom movement. The Vice President noted that the movement inspired a nationwide spirit of self-reliance through the ideals of Satya and Ahimsa. He added that as the country works towards building an Atmanirbhar Bharat and strives towards the vision of Viksit Bharat, the spirit of self-reliance inspired by the Dandi March continues to guide the nation's journey.

Sharing a Sanskrit shloka, Prime Minister Narendra Modi emphasized on the triumph of truth. Mr Modi said truth always prevails and falsehood is ultimately destroyed. The Prime Minister added, one should follow the path on which the Sages attained bliss and realised the supreme truth.

Meanwhile, Lok Sabha Speaker Om Birla said that the historic journey from Sabarmati Ashram to Dandi was not merely a movement against the salt law, but a great Satyagraha that awakened the consciousness of self-

rule, self-respect, and self-reliance in the soul of India. Mr Birla said the courageous foot march infused new energy into the aspirations for freedom across the entire country and united crores of Indians against the unjust colonial rule. The Speaker further said this inspiring journey will forever remain an indelible memory of our national pride and the struggle for independence.

Union Home Minister Amit Shah said that Mahatma Gandhi initiated the Dandi Satyagraha on this day, which further intensified the desire for freedom within every age and class. Mr Shah added, this was a step taken towards Swadeshi that changed the direction of the independence movement.

**SAKLEN/RISHU/1127**

**FAROOQ ABDULLAH ATTACK**

National Conference president and former Jammu and Kashmir Chief Minister Farooq Abdullah had a miraculous escape when a gunman opened fire on him after coming from behind while Abdullah was leaving a marriage function in Jammu last night. Akashvani Jammu Correspondent reports that Deputy Chief Minister Surinder Choudhary and advisor to Chief Minister Omar Abdullah, Nasir Aslam Wani, were accompanying Abdullah when the incident occurred. The accused has been identified as 63 year-old Kamal Singh Jamwal, son of Ajit Singh, a resident of Purani Mandi in Jammu, who told police that he was waiting for an opportunity to target Abdullah for the last 20 years. Thanking Allah for saving the life of his father, Omar Abdullah said, "The details are sketchy at the moment, but what is known is that a man with a loaded pistol was able to get within a point-blank range and discharge a shot." Police said an attempt was made on the life of Abdullah when he was attending a marriage ceremony at the Royal Park in Greater Kailash, Jammu. The security deployed with the protectee immediately swung into action, thwarted the attempt and took the accused into custody, who was later identified as Kamal Singh. The pistol used in the crime has been seized from the accused's possession. Further investigation is underway.

**SHUKLA::JATIN DPP 12.03.2026**

**RAJYA SABHA-FAROOQ**

Leader of the House in Rajya Sabha JP Nadda has assured the House that a comprehensive investigation will be carried out to uncover the full circumstances behind the reported attack on former Chief Minister of

Jammu and Kashmir, Farooq Abdullah. Responding to the issue raised by the Leader of Opposition Mallikarjun Kharge, Mr Nadda said that the government is taking the matter very seriously and assured the House that a detailed inquiry will be conducted. Mr Nadda said it is a matter of grave concern, and the government is committed to ensuring a thorough investigation. He further added that the Centre government remains committed to protecting the life and security of every citizen, including senior political leaders. Assuring the House about the safety of Mr Abdullah, Mr Nadda said the government will take all necessary measures required for his protection.

However, the Union Minister also criticised the opposition for giving the incident a political colour. He said drawing conclusions without evidence and accusing the government of having intentions against Mr Abdullah's life is inappropriate.

Referring to remarks made by opposition leaders, Mr Nadda rejected the allegations and said such claims reflected the mindset of the opposition.

Mr Nadda further reiterated that the government is serious about the matter and that a fair and comprehensive investigation will be carried out.

During the Zero Hour, the leader of the opposition, Mallikarjun Kharge, raised concerns over law and order in J&K after ssassination attempt on Farooq Abdullah.

In the House, National Conference MP Chowdry Mohammad Ramzan, also alleged that there was no police protection for Farooq Abdulla at the time of the attack.

**SANJEEV/1140**

**SHUKLA::JATIN DPP 12.03.2026**

**LS - ADJOURN**

Lok Sabha was adjourned till 12 noon following uproar by Opposition over various issues. When the House began its proceedings at 11 AM, Speaker Om Birla tried to take up Question Hour but the opposition members were in their feet to raise their issues. Mr Birla said that Question Hour is very important as the members ask important questions. He urged everyone to allow the Question Hour. However, the opposition members did not pay heed to the request which led to the adjournment of the House till 12 noon. Mr Birla today chaired the proceedings of the House after the opposition's resolution seeking his removal was negated with a voice vote yesterday.

**DIPENDRA/ANUPAM/1138**

**SHUKLA DP-II 12.03.2026**

**INDIA TANKER - HORMUZ**

Iran has allowed India-flagged tankers to pass through the Strait of Hormuz following talks between External Affairs Minister S. Jaishankar and his Iranian counterpart Abbas Araghchi. Indian tankers 'Pushpak' and 'Parimal' have been passing safely through the Strait of Hormuz even as ships from the US, Europe and Israel continue to face restrictions in the strategically important waterway. Ensuring the safe navigation of tankers through the Strait of Hormuz figured prominently during a conversation between EAM Jaishankar and Iranian Foreign Minister Abbas Araghchi on Tuesday. The two leaders discussed the evolving situation in West Asia, and the issue of maritime movement through the strait was a key point of discussion. This was their third conversation since the outbreak of the Iran war. India, which is Asia’s third-largest economy, relies heavily on the Strait of Hormuz as more than half of its crude oil and natural gas imports pass through the narrow maritime corridor. According to the Directorate General of Shipping, 28 Indian-flagged vessels have been operating in or near the Strait of Hormuz since hostilities began in the region. Authorities continue to monitor the situation closely as security concerns persist in one of the world’s most critical maritime energy routes.

**IANS/1125**

**NADDA-KIDNEY DAY**

On the occasion of World Kidney Day today, the Health and Family Welfare Minister Jagat Prakash Nadda has said that it is a crucial time to raise awareness about the importance of kidney health and the need for early detection and prevention of kidney-related diseases. In a social media post, Mr Nadda noted that under the leadership of Prime Minister Narendra Modi, the government launched the Pradhan Mantri National Dialysis Program (PMNDP) as a significant step towards improving healthcare access. He said that through this initiative, thousands of dialysis centers are now providing life-saving treatment to millions of people across the country. The Minister also called upon everyone to join hands in spreading awareness and ensuring that kidney health remains a priority for all.

**LPG**

India's LPG production has increased by 25 per cent following several

government measures aimed at boosting domestic supply for household consumers. Addressing an inter-ministerial briefing on recent developments in West Asia in New Delhi last evening, Joint Secretary in the Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma, said that on 8th of March, the government issued an order directing refineries and petrochemical complexes to maximise LPG production by diverting streams of propane, butane, propylene and butenes to the LPG pool. She added that as a result of these measures, domestic LPG production has increased by about a quarter and the entire domestic LPG production is being directed towards household consumers.

**[S/B - SUJATA SHARMA- LPG - 28 SECS]**

**<><><>**

**SHUKLA DP-I 12.03.2026**

**MEA FACT CHECK**

Government has debunked claims on social media that a massive fire broke out in an India-Israel joint defense facility in Delhi, resulting in the deaths of several workers from both countries. Fact Check Unit of External Affairs Ministry has debunked these posts and asked people to stay alert against such false and baseless claims on social media.

The Ministry has also termed the social media claims that Indian media is blaming supporters of Iran in India as fake.

**SUDHIR MP-I 12.03.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange color warning for severe heat wave conditions at isolated places over Gujarat, Saurashtra and Kutch today. The Weather Department has also predicted heavy rainfall over Arunachal Pradesh till tomorrow. IMD said that thunderstorm accompanied with lightning and gusty winds is very likely at Himachal Pradesh, Sub Himalayan West Bengal, Sikkim, Jharkhand, Odisha, Uttarakhand, Jammu and Kashmir and Ladakh during the next two days. It has also predicted hot and humid weather conditions over Coastal Karnataka, Kerala, Mahe and Gujrat till tomorrow.

**<><>SAUMYA/0725 HRS**

**ANKIT/VISHNU/RISHU/1100**

India has stepped up assistance to its citizens in West Asia as escalating regional tensions continue to disrupt travel and safety conditions

with hundreds of Indians repatriated from Lebanon and Qatar on commercial flights. According to the Indian Embassy in Beirut, the first batch of 177 Indian nationals was repatriated to New Delhi on a charter flight arranged by their employer yesterday. The group was seen off at Beirut-Rafic Hariri International Airport by India's Ambassador to Lebanon, Noor Rahman Sheikh. Meanwhile, the Indian Embassy in Qatar said more than 500 Indians who had been stranded in Qatar travelled to India on Qatar Airways flights yesterday. The passengers departed for destinations including New Delhi and Mumbai.